---

భయమేలా ఓ మనసా భగవంతుని లీలా ॥2॥ ఇదంతా పరమాత్ముని లీలా

చీకటి వెనుక వెన్నల రాదా ॥2॥ జీవిత మింతే కాదా

దీనికి చింతేల ఇదంతా పరమాత్ముని లీలా

భయమేలా ఓ మనసా భగవంతుని లీలా ఇదంతా పరమాత్ముని లీలా

సంసార జలధిలో కష్ట సుఖాలు తరంగాలు కావా ఇది ఎరుంగవా జీవా ॥2॥

శ్రీ కృష్ణను నమ్మవా ఆ కృష్ణను నమ్మవా

నీ కష్టాలన్నీ పటాపంచలై కనుపించును త్రోవ ॥2॥ అతడే నడిపించును నావా

దిగులేల జీవా కానలేవా భగవంతుని లీలా ఇదంతా పరమాత్ముని లీలా

భయమేలా ఓ మనసా భగవంతుని లీలా ఇదంతా పరమాత్ముని లీలా ॥2॥

www.telugulyrics.org